ప్రకాశం జిల్లా తేది:04.08.2024

పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంక్షేమమే ధ్యేయంగా ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు

ఆరోగ్యమే మహాభాగ్యం... అందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి: జిల్లా ఎస్పీ గారు.

విధి నిర్వహణలో పోలీసు సిబ్బందికి ఒత్తిడి, ఆందోళనను దూరం చేసి ప్రజలకి మెరుగైన సేవలు అందించే విధంగా చేయడమే లక్ష్యం:జిల్లా ఎస్పీ గారు

ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజాసేవకే అంకితమై అహర్నిశలు విధులు నిర్వహిస్తున్న ఆర్మ్డ్ రిజర్వ్డ్ మరియు వివిధ పోలీస్ స్టేషన్ లలో పోలీసు సిబ్బంది ఆరోగ్య రక్షణే లక్ష్యంగా ఆదివారం జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో జిల్లా ఎస్పీ గారి ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ క్యాంపులో ఎముకలు, ఊపిరితిత్తులు,జీర్ణాశయ, గుండె జబ్బులు మరియు జనరల్ మెడిసిన్ సంబంధించి ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ కు చెందిన స్పెషలిస్ట్ డాక్టర్లచే సిబ్బందికి పరీక్షలు నిర్వహించారు.

ఈ సంధర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో నిమగ్నమై ఉండి వారి ఆరోగ్య ప్రాధాన్యత కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే పోలీసు సిబ్బంది యొక్క ఆరోగ్య సమస్యలను ముందస్తుగా కనుగొని వాటికి తగిన వైద్య చర్యలు తీసుకొనుటకు ఈ క్యాంపు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పోలీసు విధులు చాలా కష్టంతో కూడుకున్నవని, విధి నిర్వహణలో ఎండనక, వాననక, రేయనక, పగలనక పనిచేయాల్సి ఉండటమే కాక సరైన సమయంలో ఆహారం తీసుకోకపోవడం, కుటుంబానికి దూరంగా ఉండటం, ఒత్తిడి వలన కూడా పోలీసులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని ఈ నేపథ్యంలోనే పోలీసులు వారి ఆరోగ్యంపై దృష్టి సారించాలని, స్వల్ప అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత వైద్యుల్ని సంప్రదించి చికిత్స పొంది ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవాలని ఎస్పీ గారు సూచించారు.

పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యం సరిగా లేకుంటే ఏ పని సక్రమంగా చేయలేమని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, తరుచూ వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించడానికి యోగ, మెడిటేషన్ వంటివి చేయాలని సూచించారు. సిబ్బంది ఏమైనా సమస్యలు ఉంటే వాటిని ముందుగానే గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకొని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొంతమంది వారి ఆరోగ్య సమస్యల పట్ల సరైన అవగాహన లేక చూపించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం బాగుంటుందని పేర్కొన్నారు. ఇటువంటి మెడికల్ క్యాంపులు తరచూ నిర్వహిస్తామన్నారు.

ఈ మెడికల్ క్యాంపు లో ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ కు చెందిన డాక్టర్లు ఉమాపతి చౌదరి,కె.అనిల్, యు.శ్రీనివాసులు, సిహెచ్. శ్రీధర్, జి.శ్రీనివాస్, మరియు పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఆరోగ్యపరమైన అంశాలలో పోలీస్ సిబ్బందికి డాక్టర్లు సలహాలు, సూచనలను తెలియజేసారు. ఏవైనా ఆరోగ్య సమస్యలుంటే తగిన ముందు జాగ్రత్తలను తీసుకోవాలని వైద్యులు సూచించారు.

ఈ కార్యక్రమంలో ***ASP*** (అడ్మిన్)కె. నాగేశ్వరరావు, ఏఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ భీమా నాయక్, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణారెడ్డి, ***RSI*** మరియు సిబ్బంది పాల్గొన్నారు.












